01 T

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2021 - 2022

## ప్రథమ భాష - తెలుగు

## పార్టు - ఎ & బి

తరగతి : 6 ] (గరిష్ఠమార్కులు : 80) [ సమయం : 2.45 ని॥లు

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో (పార్ట్ ఎ , బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ - ఎ తో పాటు పార్ట్ - బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నపత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 2.30ని సమయం ఉంటుంది.
4. పార్ట్-ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్-బి లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్న పత్రంలోనే రాయాలి.
5. పార్టు - ఎ లో రెండు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
7. సమాధానాలు స్పష్టంగా రాయాలి.

---

మార్కులు : 60 ] **పార్ట్ - ఎ** [ సమయం : 2 గం॥లు

**I. అవగాహన - ప్రతిస్పందన : (24 మార్కులు)**

1. ఈ కింది గేయాన్ని చదివి భావం రాయండి. 1X8=8 మా ॥

అమ్మ ఒడి చదువుల బడి మా
యమ్మ ఒడి నా కొక గుడి

అమ్మ చూపును ఒరవడి, దై
వమ్ము కంటెను త్వరపడి

అమ్మ చెప్పిన సుద్దులు, అని
శమ్ము ఒప్పిన బుద్ధులు

(లేదా)

[ Turn Over

గాంధీ టోపీ పెట్టి పాఠశాలకు బోవ
రావద్దు రావద్దంటాడు
రాట్నం బడిలో పెట్టవద్దంటాడు
టోపీ తీసి వీపులు బాదుతాడు
అయ్యో! రాజద్రోహమంత రాట్నంలో ఉన్నదంట
మాకొద్దీ తెల్లదొరతనము, దేవ
మాకొద్దీ తెల్లదొరతనము

**ఈ కింది పరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4X1=4 మా ॥**

వేటగాడు వలలో చిక్కుకున్న పిల్లి కోసం వేటకుక్కలతో వస్తున్నాడు. అది చూసిన రోమశుడు "మిత్రమా! పలితుడా! ఆ కిరాతుడు కాలయమునిలా వస్తున్నాడు. నన్ను తొందరగా రక్షించు" అన్నాడు. పలితుడు తెలివిగా వల కొరుకుతున్నట్లు నటిస్తూ, వేటగాడు దగ్గరికి వచ్చేసరికి పుటుక్కున వల కొరికి, రోమశుడు పోయే దారిచేసి తన కన్నంలోకి చటుక్కున పరుగెత్తాడు. రోమశుడు "బ్రతుకు జీవుడా" – అంటూ పుటుక్కున చెట్టెక్కాడు. వేటగాడు పిల్లి చేజారిపోయిందని విచారిస్తూ వెనుదిరిగాడు.

ప్రశ్నలు:

2. వలలో చిక్కుకున్నది ఎవరు?
3. వలను కొరికిన పలితుడు ఎక్కడకు పరుగెత్తాడు?
4. వేటగాడు ఏమని విచారిస్తూ వెనుదిరిగాడు?
5. పై గద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**కింది అపరిచిత గద్యాన్ని చదివి ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4X1=4 మా ॥**

గోపవరం అనే గ్రామంలో హంసపాదుడు అనే చిన్న రైతు ఉండేవాడు. అతనికి రత్నపాదుడనే కొడుకున్నాడు. రత్నపాదుడు బాగా చదువుకొని చాలా తెలివైనవాడనిపించుకున్నాడు. అంతటితో అతని విద్యాదాహం తీరక దూర ప్రాంతాలకు వెళ్ళి చాలా మంది గురువులను ఆశ్రయించి, పండితుడై ఇంటికి తిరిగి వచ్చాడు. కొద్ది రోజులకే రత్నపాదుని పాండిత్యం గురించి ఆ దేశపు రాజుగారికి తెలిసింది.

రాజు గారు నెలకు వెయ్యివరహాల జీతం మీద రత్నపాదుడికి తన ఆస్థానంలో ఉద్యోగం ఇవ్వదలచినట్లు వర్తమానం పంపారు. కొడుకుకు రాజుగారి ఆస్థానంలో ఉద్యోగం దొరికిందని హంసపాదుడు సంతోషించాడు.

[ Contd... 3rd

ప్రశ్నలు:

6. గోపవరంలో నివసించే రైతు పేరు ఏమిటి?

7. రత్నపాదుడు చదువు కోసం ఎక్కడకు వెళ్ళాడు?

8. రాజుగారు నెలకు ఎంత జీతం ఇస్తానన్నారు?

9. పై గద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**ఈ కింది పరిచిత గేయాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4X1=4 మా ||**

అమ్మ హృది అనురాగము, ది
వ్యమ్ము భవ్యము యోగము
అమ్మ చల్లని కరములు దా
నమ్మునకు ఆకరములు
అమ్మ చరణ తలమ్ములు క్షే
మమ్ము పండు పొలమ్ములు
అమ్మకన్నుల కాంతులు లో
కమ్మునకు సుఖశాంతులు
అమ్మయే నా సర్వము ధై
ర్యమ్ము బలమూ గర్వము

ప్రశ్నలు:

10. అమ్మ అనురాగము ఎటువంటిది?

11. అమ్మ చేతులు వేటికి నిలయములు?

12. లోకానికి సుఖశాంతులను ఇచ్చేవి ఏవి?

13. పై గేయం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**కింది అపరిచిత పద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4X1=4 మా ||**

నీళ్ళలోన మొసలి నిగిడి యేనుఁగు బట్టు
బయట గుక్క చేత భంగపడును
స్థానబలముగాని తన బలిమి కాదయా
విశ్వదాభిరామ వినుర వేమ!

[ Turn Over

ప్రశ్నలు :

14. మొసలి ఎక్కడ ఉంటుంది?

15. మొసలి బయట ఉంటే దేనికి భయపడుతుంది?

16. మొసలికి ఏనుగును పట్టుకొనే ధైర్యం ఎలా వచ్చింది?

17. పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత : (36 మార్కులు)

**కింది లఘు ప్రశ్నలకు 4 లేక 5 వాక్యాలలో జవాబులు రాయండి.** **2×2=4 మా**

18. "మాకొద్దీ తెల్లదొరతనము" – పాఠం రచించిన కవిని పరిచయం చేయండి.

19. వంకాయ గురించి జనాలు ఏమని చర్చించారు?

**కింది వ్యాసరూప ప్రశ్నలకు 8 లేక 10 వాక్యాలలో జవాబులు రాయండి.** **4×8=32 మా**

20. అమ్మ గొప్పతనాన్ని పాఠం ఆధారంగా సొంత మాటల్లో రాయండి.

**(లేదా)**

ఆంగ్లేయుల ప్రభుత్వాన్ని భారతీయులు వద్దనడానికి గల కారణాలను గేయం ఆధారం వివరించండి.

21. 'తృప్తి' కథలో పూర్ణయ్య పాత్ర ద్వారా మీరు తెలుసుకున్న విషయాలు ఏమిటి?

**(లేదా)**

సమయస్ఫూర్తి కథను సొంత మాటల్లో రాయండి.

22. ఆంధ్రరాష్ట్ర అవతరణలో పొట్టి శ్రీరాములు త్యాగం గురించి సొంత మాటల్లో రాయం

**(లేదా)**

తెలుగు భాష, సంస్కృతులపై 'శంకరం బాడి సుందరాచారి' సాధికారతను తెలిపే సంఘట సొంత మాటల్లో రాయండి.

23. ఎలుక – పిల్లి మాటలను సంభాషణ రూపంలో రాయండి.

**(లేదా)**

పూర్ణయ్య లాంటి వ్యక్తులు మీకు తెలిసిన వారుంటే వారని ప్రశంసిస్తూ రాయండి.

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2021 - 2022
## ప్రథమ భాష - తెలుగు
## పార్టు - బి

తరగతి : 6 ] (గరిష్ఠమార్కులు: 20) [ సమయం : 30 ని॥లు

| విద్యా ప్రమాణాలు | అవగాహన - ప్రతిస్పందన | వ్యక్తీకరణ - సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 - 17 | 18 - 23 | 24 - 43 | | |
| కేటాయించిన మార్కులు | 24 | 36 | 20 | 80 | |
| పొందిన మార్కులు | | | | | |

విద్యార్థి పేరు : ........................................ క్రమ సంఖ్య : ....................

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రం నందే రాసి (పార్ట్-ఎ) సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.

### III. భాషాంశాలు : (20 మార్కులు)

గీత గీసిన పదాలకు సరైన సమాధానాలు బ్రాకెట్లలో గుర్తించండి. 20 × 1 = 20

24. మంచి వారితో మైత్రి గొప్ప జీవితానికి మార్గం చూపుతుంది. (అర్థాన్ని గుర్తించండి) [ ]

ఎ) కోపం బి) తాపం సి) స్నేహం డి) వైరం

25. విదేశీయుల దొరతనం లో స్వేచ్ఛ ఉండదు. (అర్థాన్ని గుర్తించండి) [ ]

ఎ) ప్రభుత్వం బి) వ్యక్తిత్వం సి) కవిత్వం డి) గొప్పతత్త్వం

26. ఎలుక కలుగులో నివసిస్తుంది. (సమానార్థక పదాలను గుర్తించండి) [ ]

ఎ) కన్నం, రంధ్రం బి) కన్నం, సున్నం సి) బిలం, హాలం డి) రంధ్రం, హాలం

27. చేటు కలిగించే పనులు చేయకూడదు. అవి జీవితానికి ఎంతో కీడు చేస్తాయి. (సమానార్థక పదాన్ని గుర్తించండి) [ ]

ఎ) అవి బి) ఇవి సి) హాని డి) పని

28. పెద్దలు చెప్పిన మంచి మాటలు వినాలి. పిల్లలు ............ పనులు చేయకూడదు. (వ్యతిరేక పదాన్ని గుర్తించండి) [ ]
ఎ) కడు బి) చెడు సి) గూడు డి) కూడు

29. అపకారం చేసిన వారికైనా మేలు చేయాలి. (వ్యతిరేక పదాన్ని గుర్తించండి) [ ]
ఎ) మమకారం బి) శ్రీకారం సి) హాహాకారం డి) ఉపకారం

30. ప్రాణం పోయినా అబద్ధం చెప్పకూడదు (వికృతి పదాన్ని గుర్తించండి) [ ]
ఎ) పానం బి) గానం సి) దానం డి) మానం

31. బడికి వెళ్ళడం అంటే మాకెంతో సంతసం (ప్రకృతి పదం గుర్తించండి) [ ]
ఎ) సంతృప్తి బి) సంతోషం సి) సమావేశం డి) సందేశం

32. పింగళి వెంకయ్యగారు జాతీయ జెండా రూపకర్త (భాషాభాగాన్ని గుర్తించండి) [ ]
ఎ) క్రియ బి) విశేషణం సి) సర్వనామం డి) నామవాచకం

33. పనిని తెలిపే పదాన్ని ఏమంటారు? [ ]
ఎ) విశేషణం బి) అవ్యయం సి) క్రియ డి) నామవాచకం

34. పాఠాలు + ఎన్ని – కలిపి రాసినపుడు ఏర్పడే పదం [ ]
ఎ) పాఠాలన్ని బి) పాఠాలెన్ని సి) ఎన్ని పాఠం డి) అన్ని పాఠాలు

35. మనమందరం కలిసి మెలసి జీవిద్దాం. (పదం విడదీయండి.) [ ]
ఎ) మనము + అందరం బి) మన + అందరం
సి) మనమం + దరం డి) మనమం + అందరం

36. 'అ' నుంచి 'ఔ' వరకు ఉండే అక్షరాలనేమంటారు? [ ]
ఎ) హల్లులు బి) అచ్చులు సి) ఉభయాక్షరాలు డి) హ్రస్వాలు

37. పరుషాక్షరాలు గుర్తించండి [ ]
ఎ) గ జ డ ద బ బి) క చ ట త ప
సి) య ర ల వ డి) శ ష స హ

38. 'కలకడ' – ఈ పదంలో 'ం' చేర్చితే ఏర్పడే అర్థవంతమైన పదం ఏది? [ ]
ఎ) కంలకడ బి) కలకండ సి) కలకడం డి) కకలడం

[ Contd... 3rd

39. వీటిలో దీర్ఘంతో మొదలయ్యే పదం ఏది? [ ]

ఎ) తపన  బి) కిటికి  సి) దారం  డి) తలుపు

40. ఈ కింది వాటిలో 'త' వర్గకు చెందిన అక్షరాన్ని గుర్తించండి. [ ]

ఎ) క  బి) ద  సి) మ  డి) ప

41. తృప్తి: (సొంత వాక్యం రాయండి).

___________________________________________

42. వేగంగా: (సొంత వాక్యం రాయండి).

___________________________________________

43. కథ: (సొంత వాక్యం రాయండి).

___________________________________________